క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

అనంతగిరి: వికారాబాద్ పట్టణ విద్యుత్ ఉప కేంద్రంలో అత్యవసర మరమ్మతుల కారణంగా ఆదివారం పట్టణంలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ట్రాన్స్‌కో డీఈ సంజీవ్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

ధారూరు మార్కెట్‌కు 1,122 బస్తాల వేరుశనగలు

ధారూరు: ధారూరు వ్యవసాయ మార్కెట్‌కు శనివారం 1,122 బస్తాల వేరుశనగ వచ్చిందని మార్కెట్ కార్యదర్శి సిద్ధమ్మ తెలిపారు. క్వింటాల్‌కు రూ. 6,500, 7,000, 7,200 వరకు అమ్మకాలు జరిగాయన్నారు. కందులు 507 బస్తాలు వచ్చాయని, క్వింటాల్‌కు రూ. 10,000, 10,375, 10,475 వరకు ధర పలికిందని వివరించారు. అలాగే, 215 బస్తాల సన్నరకం వడ్లు వచ్చాయని, క్వింటాల్‌కు రూ. 3 వేల చొప్పున వ్యాపారులు కొనుగోలు చేశారని పేర్కొన్నారు.

ప్రత్యేకాధికారికి సన్మానం



రియాజ్ అహ్మద్‌ను సన్మానిస్తున్న నాయకులు

కొడంగల్ రూరల్: మండలంలోని ఉడిమేశ్వరం గ్రామ పంచాయతీకి సంబంధించి ప్రత్యేకాధికారిగా నియమితులైన వెటర్నరీ డాక్టర్ రియాజ్ అహ్మద్‌ను శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. సర్పంచుల పదవీకాలం ముగియడంతో ప్రభుత్వం ప్రత్యేకాధికారులను నియమించడంతో శనివారం గ్రామానికి వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కె.శ్రీనివాస్, జె.నరేందర్, బి.లక్ష్మప్ప, సి.సాయిలు జి.మహేష్ పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే ప్రసవాలు చేయించుకోవాలి



లబ్ధిదారులకు కిట్ అందజేస్తున్న చంద్రప్రకాశ్

కుల్కచర్ల: గర్భిణులు ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే ప్రసవాలు చేయించుకోవాలని మండల కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ చంద్రప్రకాశ్ సూచించారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో ముగ్గురు ప్రసవించగా వారికి మెటర్నటీ చైల్డ్ హెల్త్ డెలివరీ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. కావునా, గర్భిణులు ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే వైద్యం చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో స్థానిక వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టాలెంట్ టెస్ట్‌లో విద్యార్థుల ప్రతిభ

రాష్ట్రస్థాయికి ఎంపిక



విద్యార్థులను అభినందిస్తున్న హెచ్ఎం, ఉపాధ్యాయులు

ధారూరు: మండల పరిధిలోని కుక్కింద ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు నీలకంఠం, స్పందన జిల్లాస్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు. శనివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లాస్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్‌లో నీలకంఠం ప్రథమస్థానం, స్పందన ద్వితీయ స్థానం నిలిచి రాష్ట్ర పోటీలకు ఎంపిక కావడంపై హెచ్ఎం రవీందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న స్పీకర్

అనంతగిరి: ఎస్‌జీటీయూ సంఘం ఆధ్వర్యంలో ప్రచురించిన నూతన సంవత్సరం క్యాలెండర్‌ను శనివారం అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్‌కుమార్ వికారాబాద్‌లో ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి నరేందర్, వీరేశం, నర్సింహరెడ్డి, వికారాబాద్ పట్టణ అధ్యక్షుడు ఆనంద్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, నర్సింలు, నర్సింలు చారి, రమేష్, మొగులయ్య, యాదయ్య, అంజయ్య, రాజరత్నం, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

డేంజర్ టర్నింగ్స్!

ప్రమాదాలకు నిలయాలుగా మూల మలుపులు

- సూచిక బోర్డుల ఏర్పాటులో నిర్లక్ష్యం
- ఆందోళనలో వాహనదారులు

బషీరాబాద్: మండలంలోని ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్ రోడ్ల మలుపుల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో తరుచు వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. మూలమలుపుల వద్ద ఎదురుగా వచ్చే వాహనాలకు రోడ్డుకు పక్కనే ఉన్న ముళ్లచెట్లు అడ్డంగా ఉండడంతో కనిపించక యాక్సిడెంట్లు జరుగుతున్నాయి. మరీ ముఖ్యంగా బషీరాబాద్ - ఎక్మాయి, బషీరాబాద్- కొత్లాపూర్, ఇందర్‌చెడ్- అయ్యాలం, నవల్గా- నీళ్లపల్లి, నీళ్లపల్లి- మైల్వార్, బషీరాబాద్- గంగ్వార్ గేట్, మల్కన్‌గిరి- రెడ్డిఘణాపూర్ గ్రామాల మధ్య డేంజర్ మలుపులు ఉన్నాయి. ఈ మలుపుల వద్ద ప్రమాదాల నియంత్రణకు అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టలేదు. వేగంగా వచ్చే వాహనాలు మూల మలుపులను గమనించకపోతే అదుపు తప్పి ప్రమాదాల బారిన పడి ఆస్పత్రుల పాలవుతున్నారు. వాస్తవానికి అలాంటి మలుపుల వద్ద రేడియం స్టిక్కర్లతో సూచిక బోర్డులు పెట్టాలి. వాటి దిశను సూచించే సూచిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు, హెచ్చరికలు పెట్టాలి. కానీ మండలంలో ఎక్కడ కూడా సూచిక బోర్డులు లేవు. దీంతో మలుపుల వద్ద తరుచు ప్రమాదాలు జరుగుతున్నాయి. కనీసం రోడ్డుకు ఇరువైపుల ఉన్న ముళ్ల చెట్లను కూడా తొలగించడం లేదు. తాండూరు- బషీరాబాద్ మార్గంలో ముళ్ల కంచె రోడ్లపైకి విస్తరించాయి. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.



ఎక్మాయి సమీపంలో మలుపు వద్ద ఉన్న ముళ్లచెట్లు

చర్యలు తీసుకుంటాం

మండలంలో ఆర్‌అండ్‌బీ, పీఆర్ శాఖల కింద తారురోడ్లు ఉన్నాయి. మూల మలుపుల వద్ద ప్రమాదాలు జరుగకుండా సూచిక బోర్డుల ఏర్పాటు చేసే బాధ్యత ఆశాఖలదే. గతంలో రోడ్డు ప్రమాదాలు ఎక్కడెక్కడ ఎక్కువగా జరుగుతున్నాయో గుర్తించి చర్యలు తీసుకోవాలని ఆర్‌అండ్‌బీ, పీఆర్ శాఖల అధికారులకు నివేదికలు ఇచ్చాం. మరోసారి నివారణకు చర్యలు తీసుకుంటాం. – వేణుగోపాల్‌గౌడ్, ఎస్‌ఐ

మైనార్టీల సంక్షేమానికి కృషి చేయండి



విలేకరులతో మాట్లాడుతున్న ఎస్‌బి.గుల్షన్

కొడంగల్ రూరల్: ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి చర్యలు తీసుకోవాలని ఎంఐఎం నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్‌బి.గుల్షన్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గంలో అన్ని రంగాల్లో వెనకబడిన ముస్లింల అభ్యున్నతికి సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేయాలన్నారు. మైనార్టీ గురుకుల పాఠశాల భవన నిర్మాణం, స్మశాన వాటిక ప్రహరీ నిర్మాణం, శిథిలావస్థకు చేరిన షాదీఖానా అభివృద్ధికి సహకరించాలని కోరారు. ముస్లిం విద్యార్థులకు ఉచిత శిక్షణా కేంద్రాలు, విదేశాల్లో చదువుకునేందుకు ఓవర్సీస్ స్కాలర్ షిప్పులు, మైనార్టీలకు ఆర్థిక భరోసా, అన్ని వర్గాలతో సమానంగా అభ్యున్నతికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎండీ.సర్తజ్ హుస్సేన్, సయ్యద్ ముస్తాఫా, ఎండీ.ముర్తుజా, ఎండీ.అజర్, ఎండీ.షన్వాజ్ హుస్సేన్, సయ్యద్ అర్షద్ అలీ ఖాన్ పాల్గొన్నారు.

మధ్యాహ్న కార్మికుల సమస్యలు తీర్చాలి

సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రయ్య



మాట్లాడుతున్న సీఐటీయూ నేత చంద్రయ్య

బొంరాస్‌పేట: మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బుస్స చంద్రయ్య డిమాండ్ చేశారు. శనివారం మండల విద్యావనరుల కేంద్రం ఎదుట విలేకర్లతో మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలన్నారు. నిర్వహణను స్వచ్ఛంద సంస్థలకు ఇవ్వరాదన్నారు. స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా చేయాలన్నారు. 4లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని 13 రకాల డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాలను మండల విద్యావనరుల కేంద్రంలో అందజేశారు.

ఘనంగా బాలసభ ఎలక్షన్ నిర్వహణ



కమిటీలకు ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

దోమ: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు ఆధ్వర్యంలో మ్యాజిక్ బస్ సంస్థ సభ్యులు బాలసభ ఎలక్షన్ నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులకు విద్య, తల్లిదండ్రులు, ఆరోగ్య, మౌలిక సదుపాయాలు, క్రీడా కమిటీలను ఏర్పాటు చేసి వాటికి సంబంధించిన ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో పాల్గొన్న విద్యార్థులను ఓటింగ్ ద్వారా కమిటీలకు ఎన్నుకున్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు రాములు మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి ఎలక్షన్ ఏ విధంగా జరుగుతుందో ప్రత్యక్షంగా తెలుసుకోవాలన్నారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రశాంతమైన వాతావరణంలో వినియోగించుకొని సరైన వ్యక్తిని ఎన్నుకోవాలన్నారు. పరిపాలన విభాగంలో అనేక శాఖలు ఉంటాయని, వాటిని ప్రతి విద్యార్థి తెలుసుకోవాలన్నారు. ప్రజలకు ఏ శాఖ, ఏ రకమైన పాలనను అందిస్తుందో, వాటిని క్లుప్తంగా తెలుసుకునేలా శ్రద్ధ చూపాలన్నారు. కార్యక్రమంలో మ్యాజిక్ బస్ సిబ్బంది, సీఆర్‌పీ సతీశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నవాబుపేటకు ప్రత్యేకాధికారుల నియామకం



ప్రత్యేకాధికారిని సన్మానిస్తున్న గ్రామస్తులు

నవాబుపేట: అక్నాపూర్- విజయ్‌కుమార్, ఆర్కతల- విజయ్‌కుమార్, అత్తాపూర్ - విజయ్‌కుమార్, చించల్‌పేట-విజయ్‌కుమార్, దాతాపూర్- శ్రీప్రియ, ఎక్‌మామిడి- శ్రీప్రియ, గంగ్యాడ- శ్రీప్రియ, గొల్లగూడ - శ్రీలత, గుబ్బడిఫత్తేపూర్- శ్రీలత, కడ్చర్ల- శ్రీలత, కేషవపల్లి- విజయకుమారి, చిట్టిగిద్ద- విజయకుమారి, తిమ్మారెడ్డిపల్లి- విజయకుమారి, నాగిరెడ్డిపల్లి- విజయకుమారి, కొజ్జవనంపల్లి- ఎంఈఓ గోపాల్, కుమ్మరిగూడ- ఎంఈఓ గోపాల్, లింగంపల్లి- ఎంఈఓ గోపాల్, మాదారం - ఎంఈఓ గోపాల్, మాదిరెడ్డిపల్లి-గోపాల్, మైతాప్‌ఖాన్‌గూడ-గోపాల్, మమ్మదాన్‌పల్లి-గోపాల్, మీనపల్లికలాన్- గోపాల్, ముబారక్‌పూర్- జైరాం, మూలమాడ- జైరాం, నారెగూడ- జైరాం, నవాబుపేట- ప్రసన్నలక్ష్మి, పూలపల్లి- ప్రసన్నలక్ష్మి, పులుమామిడి- ప్రసన్నలక్ష్మి, వట్టిమీనపల్లి- సుమిత్రమ్మ, యావాపూర్-సుమిత్రమ్మ, ఎల్లకొండ- సుమిత్రమ్మ, ఎత్‌రాజ్‌పల్లి- సుమిత్రమ్మ, ప్రత్యేకాధికారులు శనివారం కొలువుదీరారు. మండల పరిధిలోని నారెగూడ గ్రామంలో ప్రత్యేకాధికారి తహసీల్దార్ జైరాంను ఆ గ్రామ మాజీ సర్పంచ్ పర్మయ్య, గ్రామస్తులు సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామస్తులు ప్రత్యేకాధికారులకు సహకరించాలని సూచించారు.

అసాంఘిక కార్యకలాపాలకు తావివ్వొద్దు

సీఐ సంతోష్‌కుమార్



లాడ్జి నిర్వాహకులతో మాట్లాడుతున్న సీఐ

తాండూరు టౌన్: లాడ్జిల్లో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు తావివ్వొద్దని తాండూరు పట్టణ సీఐ సంతోష్ కుమార్ పేర్కొన్నారు. శనివారం ఆయన పట్టణంలోని లాడ్జిలకు సంబంధించిన యజమానులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. లాడ్జిలో బస చేసే వారి ఫొటో, ఐడెంటిటీ కార్డు, అడ్రస్ ప్రూఫ్, ఆధార్‌కార్డు, ఫోన్ నంబర్లను తప్పకుండా తీసుకోవాలన్నారు. సదరు వివరాలను కచ్చితంగా రికార్డుల్లో రాయాలన్నారు. లాడ్జిలోని అన్ని ఏరియాలు కనపడేలా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. జూదం, వ్యభిచారం, మద్యపానం వంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చూడాలన్నారు. అలాంటి వాటిని ప్రోత్సహించే లాడ్జి నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. లాడ్జిలో పనిచేసే సిబ్బంది పూర్తి వివరాలు కూడా తీసుకోవాలన్నారు. అగ్నిప్రమాదం జరుగకుండా ఫైర్ సేఫ్టీ నిబంధనలను పాటించాలన్నారు. నిబంధనలు పాటించని లాడ్జిలను సీజ్ చేస్తామని హెచ్చరించారు.

రాముడిపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు

కొడంగల్ రూరల్: శ్రీరాముడిని అవహేళన చేస్తూ చేసిన అనుచిత వ్యాఖ్యలపై హిందూ వాహిని సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే అతనిపై పోలీసులు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. పట్టణంలో శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ.. ఆదివారం 4 తేదీ ఉ.10గంటలకు హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ అంబేడ్కర్ విగ్రహం వద్ద నిర్వహించనున్న నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై హిందూ బంధువులు తమకు సమీపంలో ఉన్న పోలీస్‌స్టేషన్‌లో కేసు పెట్టాలని సూచించారు.

జర్నలిస్టుల పాత్ర కీలకం

జమాతే ఇస్లామి హింద్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అబ్దుల్ మజీద్ షోయబ్

అనంతగిరి: సమాజ అభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర కీలకమని జమాతే ఇస్లామి హింద్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అబ్దుల్ మజీద్ షోయబ్ అన్నారు. ఈ మేరకు శనివారం వికారాబాద్‌లో జమాతే ఇస్లామి హింద్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజహితం కోసం జర్నలిస్టులు కృషి చేస్తున్నారన్నారు. సమాజం నిర్మాణంలో మీడియా సహకారం తప్పనిసరన్నారు. ప్రజాస్వామ్య కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. సమాజంలో ఏ మారుమూల ప్రాంతాల్లో జరిగిన సంఘటనలను సమాజానికి తెలియజేసేది జర్నలిస్టులేనని కొనియాడారు. ప్రభుత్వానికి , ప్రజలకు వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కారం కోసం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు అంజద్ హుస్సేన్, పట్టణ అధ్యక్షుడు ఫయాజోద్దీన్, అబ్దుల్ రవూఫ్, జాకీర్ మోహియొద్దీన్, హబీబ్, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరించండి

ఎంపీటీసీ శాంతు



తాగునీటి ట్యాంక్‌ను పరిశీలిస్తున్న ఎంపీటీసీ

తాండూరు రూరల్: మండలంలోని అంతారం గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని ఎంపీటీసీ శాంతు కోరారు. శనివారం గ్రామంలోని అంబేడ్కర్ విగ్రహం ఎదుట ఉన్న మంచినీటి ట్యాంక్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ మాట్లాడుతూ.. మంచినీటి ట్యాంక్ లీకు కావడంతో తాగునీరు వృథాగా పోతుందన్నారు. వేసవి కాలం సమీపిస్తున్నందున తాగునీటి సమస్య రాకుండా ప్రత్యేకాధికారి దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. పారిశుద్ధ్యం పనులు ఎప్పటికప్పుడు మెరుగుపర్చాలని ఎంపీఓ రతన్‌సింగ్ పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ పెండ్యా నర్సింలు, నాయకులు జంగని మొగులప్ప, సంగెం శ్రీనివాస్‌లు ఉన్నారు.

పాలకవర్గానికి సన్మానం



పాలకవర్గాన్ని సన్మానిస్తున్న గ్రామస్తులు

తాండూరు రూరల్: మండల పరిధిలోని చిట్టిఘనాపూర్ గ్రామ పంచాయతీ పాలకవర్గాన్ని గ్రామస్తులు సన్మానించారు. శనివారం జీపీ కార్యాలయంలో మాజీ సర్పంచు ఈడ్గి మంజురాణి, వార్డు సభ్యులను శాలువా, పూలమాలతో సన్మానించారు. ఆయన మాట్లాడుతూ.. తనను అదరించిన చిట్టిఘనాపూర్ గ్రామ ప్రజలకు రుణపడి ఉన్నానన్నారు.

దేవాలయానికి విరాళం

దోమ: మల్లేపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ లక్ష్మీనర్సింహాస్వామి దేవాలయానికి గుండాల గ్రామానికి చెందిన పటోళ్ల ప్రభాకర్ రెడ్డి విరాళం అందజేశారు. ఈ మేరకు శనివారం ఆయన ఆలయ నిర్వాహకులకు రూ. 10 వేల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేవాలయాల అభివృద్ధికి తనవంతు సహకారం ఎల్లప్పుడు అందిస్తానన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు దైవభక్తి అలవర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

పాడి పరిశ్రమతో మంచి లాభాలు

షాబాద్: పాడి పరిశ్రమతో రైతులకు మంచి లాభాలు వస్తాయని సేవా స్ఫూర్తి ఫౌండేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ రత్నాకర్ పేర్కొన్నారు. శనివారం షాబాద్ మండల పరిధిలోని రేగడిదోస్వాడ గ్రామంలో పాడి రైతులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుగుణ మాల రైతు ఉత్పత్తి దారుల సంఘం ఏర్పాటు, పాడి రైతులకు అవగాహన కల్పించారు. వ్యవసాయంతో పాటు 1లేదా 2 పాడి పశువులను పెంచుకోవాలన్నారు. మిశ్రమ వ్యవసాయ పద్ధతిలో పాడి పశువులను వ్యవసాయ ఉత్పత్తులతో పెంచి అదనపు ఆదాయం, ఉపాధి పొందొచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సుగుణ మాల రైతు ఉత్పత్తి దారుల సంఘం డైరెక్టర్లు లింగం, మల్లారెడ్డి, గోపాల్‌రెడ్డి, అంజయ్య పాల్గొన్నారు.

పీఏసీఎస్ చైర్మన్ కాంగ్రెస్ వశం



జయకృష్ణకు మిఠాయి తినిపిస్తున్న నాయకులు

బొంరాస్‌పేట: బొంరాస్‌పేట మండలంలోని మెట్లకుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) చైర్మన్ పదవిపై పెట్టిన అవిశ్వాసం నెగ్గింది. అధికార పార్టీ డైరెక్టర్లు శనివారం చైర్మన్ పదవిని దక్కించుకున్నారు. మెట్లకుంటకు చెందిన కాంగ్రెస్‌పార్టీ మండల మాజీ అధ్యక్షుడు జయకృష్ణను చైర్మన్ పదవికి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జయకృష్ణకు మిఠాయిలు తిపించి అభినందనలు తెలిపారు. సమావేశంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ కృష్ణ, కోస్గి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్రాములుగౌడ్, పార్టీ నాయకులు నర్సింలుగౌడ్, సూర్యప్రకాశ్‌గౌడ్, శేఖర్, రాంచంద్రారెడ్డి, మల్లేశం, బసిరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ



పండ్లు పంపిణీ చేస్తున్న ట్రస్ట్ సభ్యులు

కుల్కచర్ల: కేఎస్‌ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్‌కుమార్ రెడ్డి పుట్టిన రోజును కుల్కచర్లలో ఘనంగా నిర్వహించారు. మాజీ సర్పంచ్ జానకిరాం,చాపల గూడెం మాజీ సర్పంచ్ లక్ష్మణ్ ఆధ్వర్యంలో మండలంలోని ప్రైవేట్ ఆస్పత్రుల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ.. శరత్‌కుమార్‌రెడ్డి వంటి వ్యక్తులు నేటి స మాజానికి స్ఫూర్తినిచ్చే నాయకులని పేర్కొన్నారు.

శిశుమందిర్‌లో సామూహిక అక్షరాభ్యాసం



చిన్నారులతో అక్షరాభ్యాసం చేయిస్తున్న తల్లిదండ్రులు

పరిగి: పట్టణ కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో శనివారం సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. సరస్వతీ మాత జన్మించిన రోజును పురస్కరించుకొని ఆయా గ్రామాల నుంచి వచ్చిన చిన్నారులకు అక్షరభ్యాసం చేయించారు. ఈ విశిష్ట పర్వదినం అక్షరాభ్యాసం చేయించుకున్న చిన్నారుల్లో గ్రహశక్తి, జ్ఞాపకశక్తి, ధారణ శక్తి పెంపొందుతుందన్నారు. ఈనెల 14న వసంత పంచమి సందర్భంగా సమూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. కావునా 13లోపు చిన్నారుల పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు.

స్టడీ మెటీరియల్ అందజేత



స్టడీ మెటీరియల్ అందజేస్తున్న భరత్

కుల్కచర్ల : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పరిగి బ్లాక్ బీ అధ్యక్షుడు కర్రె భరత్ స్టడీ మెటీరియల్స్ అందజేశారు. ఈ మేరకు శనివారం ఎంపీపీ సత్యహరిశ్చంద్ర, ఎంఈఓ హబీబ్, డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి స్టడీ మెటిరియల్స్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల అభ్యున్నతికి ప్రత్యేక కృషి చేస్తానని తెలిపారు. ప్రతి విద్యార్థి ఉపాధ్యాయులు బోధించే పాఠ్యాంశాలను శ్రద్ధగా వింటూ ఉత్తీర్ణులు కావాలన్నారు. జిల్లాలో కుల్కచర్ల పాఠశాల మెరుగైన ఫలితాలను రాబట్టేలా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ , స్థానిక నేతలు, ఎస్ఐ శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా సోషల్ ఫోరం కార్యవర్గం ఎన్నిక

అనంతగిరి: వికారాబాద్ జిల్లా సోషల్ ఫోరం నూతన కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. వికారాబాద్‌లో జరిగిన జిల్లా ముఖ్యప్రతినిధుల సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా గౌరవ అధ్యక్షుడిగా లాలయ్య, అధ్యక్షుడిగా బస్వరాజు, ప్రధాన కార్యదర్శిగా చంద్రమోహన్, ఉపాధ్యక్షుడిగా నరేందర్‌రెడ్డి, విజయభారతి, ఎండీ సర్దార్, శేఖర్, కార్యదర్శులుగా వెంకటేష్, శ్రీనివాస్‌రెడ్డి, భాగ్యరెడ్డి, ప్రవీణా, కోశాధికారిగా వెంకటేశం, ఉప కోశాధికారిగా నర్సింలు, మీడియా ప్రతినిధులుగా యాదయ్య, సురేందర్‌రెడ్డి, సాంస్కృతిక విభాగం కార్యదర్శిగా రాములు, గౌరవ సలహాదారులుగా వెంకటేశం, అంజనేయులు, అరుణ్‌కుమార్, యాదమ్మలు ఎన్నికయ్యారు.

యూత్ కమిటీల ఏర్పాటు

తాండూరు రూరల్: మండల పరిధిలోని ఆయా గ్రామా ల్లో కాంగ్రెస్ పార్టీ యూత్ కమిటీలను ఏర్పాటు చేశారు. శనివారం మండలంలోని వీరారెడ్డిపల్లి ,బెల్కటూర్ ,రాంపూర్, చంద్రవంచ, ఓగిపూర్ గ్రామాల్లో నియమించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు నాగప్ప మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటుతామన్నారు. కార్యక్రమంలో యూత్ ప్రెసిడెంట్ జగదీష్, నాయకులు పురుషోత్తంరెడ్డి, హర్షవ ర్ధన్‌రెడ్డి, సుధాకర్, శ్రీకాంత్‌రెడ్డి, పటేల్ జగదీశ్వర్‌రెడ్డిలు ఉన్నారు.



నియామకపత్రం అందజేస్తున్న నాయకులు